www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -338 ఆదివారం 15 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

## ప్రజల సొమ్ము దోచుకుంటామంటే
# ఊరుకోం..

**డీపీఆర్ లేకుండా ప్రజల ఇండ్లకు మార్కింగ్ ఎట్లా ఇస్తారు**
**బఫర్ జోన్ పేరుతో పేదలను తరిమికొడుతున్నారు**
**సీఎం రేవంత్‌రెడ్డి మాటల విలువ జీరో**
**కాంగ్రెస్‌కు కూల్చడం తప్పా నిర్మాణం తెలియదు**
**మూసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో కేటీఆర్**




రంగారెడ్డి **మార్చి 14 ప్రజావినికిడి ,**
మూసీ సుందరీకరణకు, అభివృద్ధికి తాము ఏమాత్రం వ్యతిరేకం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్షల కోట్ల అవినీతి ప్రణాళికలకు వ్యతిరేకమని, కచ్చితంగా అవినీతిని అడ్డుకుంటామని తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేందర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌సాగర్ ప్రాంతంలో 'మూసీ పునరుజ్జీవం-పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్' అనే కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాజేందర్‌నగర్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా కేటీఆర్ మాట్లాడారు.. పేదల భూముల విలువ ' జీరో ' అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు విలువ లేదని అన్నారు. పేదల భూముల విలువ రూ. లక్షా 50 వేల కోట్లని, ఆ విలువైన భూములపై కన్నేసిన ముఖ్యమంత్రి .. మూసీ ప్రణాళికను తెరపైకి తెచ్చారని ఆరోపించారు.

## గ్యాస్ పై ప్రజలు ఆందోళన చెందొద్దు

**తెలంగాణలో గ్యాస్ కొరత లేదు -కమర్షియల్ సిలిండర్లలో కొంత లోటు**
**సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం -ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్**
**ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన**



**హైదరాబాద్, మార్చి 14 ప్రజావినికిడి ,**తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మిగతా 2లో.



## భట్టి నివాసంలో ఏపీ సీఎం చంద్రబాబు...

**భట్టి కుమారుడు, కోడలిని కలిసి ఆశీర్వదించిన చంద్రబాబు**
**రాజకీయాలకు అతీతంగా సాగిన ఆత్మీయ పలకరింపు**
**వివాహానికి హాజరుకాలేకపోవడంతో ఇప్పుడు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం**

## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

**గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్**
**దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి**
**అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు**

**గౌహతి,మార్చి 14 ప్రజావినికిడి ,**
మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు మిగతా 2లో.



## తమిళ కవి వైరముత్తుకు జ్ఞానపీఠం

**అభినందనలు తెలిపిన స్టాలిన్, , కమల్ హసన్**



**చెన్నై, మార్చి 14 ప్రజావినికిడి ,**
సాహితీ పురస్కారాల్లో అత్యున్నతమైన జ్ఞానపీఠ్ పురస్కారానికి 2025వ ఏడాదికిగాను తమిళ సినీ గేయ రచయిత వైరముత్తు పేరును ఎంపిక కమిటీ శనివారం ప్రకటించింది. ఆయనకు ముఖ్యమంత్రి స్టాలిన్, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ తదితరులు మిగతా 2లో.

## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

**తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం**
**కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు**



**న్యూఢిల్లీ, మార్చి 14 ప్రజావినికిడి ,**
గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని తెలంగాణ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు

# ఆరని యుద్ధ జ్వాలలు

## ఖర్గ్ దీవిపై అమెరికా దాడి

**ఐదు రీఫ్యూయలింగ్ విమానాలను ధ్వంసం చేసిన ఇరాన్**
**సౌదీపై కొనసాగుతున్న క్షిపణి, డ్రోన్ దాడులు**
**షరతులకు ఓకే అంటేనే యుద్ధాన్ని ముగిస్తాం : ఇరాన్ రాయబారి**
**హార్ముజ్‌ను దాటిన రెండు భారత ఎల్పీజీ ట్యాంకర్లు**
**మొజ్తాబాను పట్టిస్తే పది మిలియన్ డాలర్లు : అమెరికా ఆఫర్**

అమెరికా- ఇజ్రాయిల్ సేనలు సైనిక చర్యలు ప్రారంభించిన తర్వాత ఇవే అత్యంత శక్తివంతమైన బాంబు దాడులని ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ ఇరాన్‌లోని సుమారు ఐదు వేల లక్ష్యాలపై దాడులు జరిగినప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ దళాలు ఖర్గ్ దీవి వైపు చూడలేదు. ప్రస్తుతానికి దీవిలోని చమురు మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోలేదని ట్రంప్ చెప్పారు. అయితే హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల ప్రయాణానికి ఇరాన్ కానీ, వేరెవరైనా కానీ ఆటంకం కలిగిస్తే తాను కూడా తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకుంటానని హెచ్చరించారు. మిగతా 2లో.



## పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్‌కు స్వేచ్ఛ

నిర్బంధాన్ని రద్దు చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు



2లో.

## ప్రజల కోసమే.. ఆశీర్వాద యాత్ర



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 15 మార్చి 2026

## శంషాబాద్ ఎస్.ఆర్ డిజి స్కూల్ ఎదుట ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘాల ధర్న

**ప్రభుత్వ సెలవు ఉన్న నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్ నడుపుతున్న యాజమాన్యం.. -రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే వై ప్రణయ్..**








**ప్రజావినికిడి,(శంషాబాద్):**
శంషాబాద్ జోన్ కేంద్రంలోని ఎస్.ఆర్.డి.జి పాఠశాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించినా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని తెలుసుకొని ఎస్.ఎఫ్.ఐ సంఘం ఎస్ ఆర్ డి జి స్కూల్ ఎదుట శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే వై ప్రణయ్ మాట్లాడుతూ, సెలవు రోజున స్కూల్ నడుపుతున్న ఎస్ ఆర్ డి జి యాజమాన్యం, విద్యార్థుల ఫీజులు వసూలు చేయడానికి స్కూల్ పెట్టి తల్లిదండ్రుల దగ్గర ఫీజు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. సెలవు రోజున కూడ స్కూల్ పెట్టినందుకు విద్యార్థులు డిప్రెషన్ కి గురై ఎస్ఎఫ్ఐ నాయకులకు ఫోన్ చేసి ఏడుస్తున్నారు, శంషాబాద్ లో అన్ని పాఠశాలలు సెలవు ప్రకటించగా ఎస్ ఆర్ డి జి యాజమాన్యం మాత్రం విద్యార్థులను పాఠశాలకు రావాలని ఒత్తిడి చేస్తున్నారు. 2025-2026 పూర్తి అవ్వకముందే 2026-2027 నూతన అడ్మిషన్లు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఇది అధికారులు వెంటనే స్పందించి ఎస్ ఆర్ డి జి స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్,తరుణ్, హర్ష,సతీష్, కౌశిక్,సాయి, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ ఏజెన్సీ ని విజిట్ చేసిన మండల అధికారులు




**ప్రజావినికిడి,(వాజేడు):**మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ లు పక్క దారి పట్టకుండా,కొరత సృష్టించి ధరలు పెంచవద్దని జంగాలపల్లి వాజేడు లో వున్నా భరత్ గ్యాస్ ఏజెన్సీ కి నోటీసు ఇవ్వడం జరిగింది,గత వారం రోజులుగా దేశంలో గ్యాస్ కొరత ఉంది అని మీడియాలో వచ్చిన కథనాలకు ముందు జాగ్రత్తగా భారత్ గ్యాస్ గోడౌన్ ని విజిట్ చేసారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్,వాజేడు ఎస్సై సతీష్,డిటీ, రాంసింగ్,గిర్ధవర్ కుమార్,జిపిఓ శంకర్,జూనియర్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు

## శ్రీ సాయిబాబా ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవం లో పాల్గొన్న మంత్రి అడ్లూరీ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి రాజీవ్ గాంధి నగర్ శ్రీ సాయి బాబా ఆలయ 9వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడిందిఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిలుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సాయి రాజ్,ఏరోళ్ల విష్ణు,ఆలేటి శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్,బాల బ్రహ్మ చారీ, శ్రీనివాస్,సుజాత యాదవ్,జ్యోతి తో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.ద

## కాటమయ్య గౌడ సంఘ ఆధ్వర్యంలో ఎల్లమ్మ విగ్రహం ప్రతిష్ట



**ప్రజావినికిడి ,(కుత్బుల్లాపూర్):** జగద్గిరిగుట్ట కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడు ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం పంతులు బృందం యాగము నిర్వహించి ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడు ధైర్యంగా నిలబడి కాటమయ్య గౌడ సంఘం స్థాపన చేసి శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు టిసిఎస్ మగ్ధుంనగర్, ఎన్టీఆర్ నగర్ శ్రీనివాస్ నగర్ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ డైరెక్టర్స్ కె విటల్ గౌడ్ డి సాయిల్ గౌడ్ పి మహేష్ గౌడ్ మురళి గౌడ్ గౌడ సంఘం సభ్యులు మహిళలు పాల్గొని విగ్రహ ప్రతిష్ట నిర్వహించిన కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షులు బింగి ఇంద్ర శ్రీహరి గౌడు కు ఘనంగా సన్మానించారు. టిసిఎస్ గౌడ సంఘం అధ్యక్షులు ఓబీసీ రాష్ట్రీయ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల సంఘాలను కుల వృత్తుల రక్షణ కోసం ప్రత్యేక చొరవ చూపుతుందని జగద్గిరి గుట్టలో కాటమయ్య గౌడ సంఘానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద గౌడ్ ఆశీర్వాదములతో గౌడ వృత్తి కులవృత్తి ముందుకు కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ దళిత సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ కిషన్ రావు పద్మశాలి సంఘం మనోజ్ యాదగిరి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## టోలీచౌక్ ప్రాంతంలో అగ్నిప్రమాదం

### ట్రాన్స్‌ఫార్మర్ షాటస్క్యూట్‌తో మంటలు

### సకాలంలో స్పందించడంతో తప్పిన ముప్పు

**హైదరాబాద్,మార్చి14 ప్రజావినికిడి** టోలిచౌకి కుతుబ్‌షాహి సెవెన్ టూమ్స్ సమీపంలో శనివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికులను ఒక్కసారిగా భయాందోళనకు గురిచేసింది. రంజాన్ మాసంలో మసీదులో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో మంటలు చెలరేగడంతో అక్కడ ఉన్న వారు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. అయితే మసీదు కమిటీ, స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దాదాపు 2000 మంది ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఈ ఘటన జరగడం వల్ల కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కానీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నగరంలోని టోలిచౌకి ప్రాంతం ఎప్పుడూ జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశం. ముఖ్యంగా రంజాన్ మాసంలో ఈ ప్రాంతంలోని మసీదులు భక్తులతో కిక్కిరిసిపోతాయి. అలాంటి సమయంలోనే కుతుబ్ షాహి సెవెన్ టూమ్స్ సమీపంలో ఉన్న సబ్‌స్టేషన్ పక్కన ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మొదట చిన్నగా ప్రారంభమైన ఈ మంటలు కాసేపట్లోనే భారీగా ఎగిసిపడుతూ పరిసర ప్రాంతాల్లోని ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. అగ్ని ప్రమాదం విషయం తెలిసిన వెంటనే మసీదు కమిటీ సభ్యులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారు.

# వనస్థలిపురంలో కలికితురాయి చేనేత,పట్టు వస్త్రాలయం

### ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన రజినీ సాయిచంద్

### మహిళలు మెచ్చే సరికొత్త చేనేత పట్టు వస్త్రాలు: కాల్వ రాంరెడ్డి, రాధిక




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మార్చి 14:**
హైదరాబాద్ మహానగరంలోని అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతో అత్యధికంగా పోటీపడుతున్నటువంటి ఎల్బీనగర్ ఈస్ట్ జోన్ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతూ సరికొత్త వ్యాపార రంగం వైపు దూసుకెళు న్న తరుణంలో మరో మైలురాయికి వనస్థలిపురం వనస్థలి హిల్స్ ప్రాంతం వేదిక అయింది. ప్రముఖ చేనేత పట్టు వస్త్రాలను మహిళలకు అందించే దివంగత తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి, సాంస్కృతిక చైర్మన్ సాయిచందు సతీమణి రజనీ సాయిచంద్ నూతన వ్యాపార రంగం వైపు అడుగులు వేస్తూ వస్త్ర వ్యాపార రంగంలో వనస్థలిపురం ప్రాంతాన్ని ఎంచుకోవడంతోపాటు వనస్థలి హిల్స్ ప్రాంతంలో కలికితురాయి చేనేత,పట్టు వస్త్రాలయం నూతన మొదటి షో రూమ్ ను శనివారం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,
హైదరాబాద్ మహానగరంలోనే వనస్థలిపురం ప్రాంతం అంటే పచ్చదనానికి మారుపేరుగా ఉన్నటువంటి ఈ ప్రాంతంలో నూతన వస్త్ర వ్యాపారంగంలోకి తమ కుటుంబాన్ని అడుగుపెట్టడంతో పాటు మొదటి షో రూమ్ లో వనస్థలిసి ప్రాంతంలో ఏర్పాటు చేయడం తమకెంతో ఆనందం ఇచ్చిందన్నారు. ఈ షో రూమ్ లో పట్టు వస్త్రాలతో పాటు చేనేత వస్త్రాలను సైతం అందుబాటులో ఉంచామన్నారు. మహిళలకు సరికొత్త వస్త్రాలను నాణ్యతతో కూడిన వస్త్రాలను అందించడం లక్ష్యంతోనే మొదటి షో రూమ్ ను ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సరళమైన ధరలతో మహిళలకు నచ్చే చేనేత పట్టు చీరలను అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం నిర్వాహకులు కాల్వ రాంరెడ్డి, రాధికలు మాట్లాడుతూ,




వనస్థలిపురం పరిసర ప్రాంతాల మహిళలకు సరికొత్త డిజైన్లతో పట్టు చేనేత చీరలను అందుబాటులో ఉంచామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సహస్ర రాఘవ హర్షిత నది చరిష్ చందు తదితరులు పాల్గొన్నారు.

# "కోరమోని నీరజ్ పటేల్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్" స్థాపన

### ట్రస్ట్ వ్యవస్థాపక ఫౌండర్ & చైర్మన్ కొరమోని హరి భూషణ్ పటేల్






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్‌నగర్ ప్రాంతంలో సామాజిక సేవలను విస్తరించేందుకు "కోరమోని నీరజ్ పటేల్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్" అనే సేవా సంస్థను స్థాపించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఫౌండర్ & చైర్మన్ హరి భూషణ్ పటేల్ తెలిపారు. ఈ ట్రస్ట్ 2026 సంవత్సరంలో స్థాపించబడగా, రిజిస్ట్రేషన్ నంబర్: 11/2026తో అధికారికంగా నమోదు చేయబడింది.

ఈ ట్రస్ట్ ద్వారా సమాజానికి ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సేవలు, పేదలకు సహాయం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విస్తృతంగా సేవలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా పిల్లల సంక్షేమం, వృద్ధులు మరియు దివ్యాంగులకు సహాయం, విపత్తు సహాయక కార్యక్రమాలు, మహిళలు మరియు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు కూడా ట్రస్ట్ ద్వారా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమాజంలో పెరుగుతున్న మద్యం మరియు ఇతర వ్యసనాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు, అలాగే సామాజిక-ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.

ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్ హరి భూషణ్ పటేల్, మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి కోరమోని భాగ్యలక్ష్మి, ట్రస్టీ ఇలిటం తోరణ శ్రీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

గతంలో ఆర్మీలో సేవలు అందించి పదవీ విరమణ పొందిన హరి భూషణ్ పటేల్ గారి కుటుంబంలో జరిగిన దుర్ఘటనతో ఈ ట్రస్ట్ ఆవిర్భవించింది. 16 ఏళ్ళ వారి కుమారుడు కోరమోని నీరజ్ పటేల్ 5 ఫిబ్రవరి 2025న అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆ బాధను సమాజ సేవగా మలచాలనే సంకల్పంతో తన కుమారుని జ్ఞాపకార్థంగా ఈ ట్రస్ట్‌ను స్థాపించినట్లు హరి భూషణ్ పటేల్ మరియు భాగ్యలక్ష్మి దంపతులు తెలిపారు.

"ప్రతి కుటుంబానికి అండగా నిలబడే పెద్ద కొడుకులా ఈ ట్రస్ట్ పనిచేస్తుంది. సమాజంలోని ప్రతి ఒక్కరికి అవసరమైన సమయంలో సహాయం అందించడం మా ప్రధాన లక్ష్యం" అని వారు పేర్కొన్నారు.

సమాజంలో సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు ప్రజలందరూ ముందుకు వచ్చి సహకరించాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# పరీక్షలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడి..





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**జిల్లాలో శనివారం మొదటిరోజు గచ్చిబౌలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్నీ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు.

పరీక్షా కేంద్రాల్లో వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరతలేదు

**ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు..**

**హాస్టల్స్, హాస్పిటల్స్ లో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం**

**జిల్లాలో సరిపడా నిల్వలు..**

**యధావిధిగానే సరఫరా జరుగుతుంది.**

**సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు..**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీగా వ్యవహరిస్తాం-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి.**

**జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు..**

**జిల్లా కలెక్టర్ చైర్మన్,డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది సభ్యులతో కమిటీ..**





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అన్నారు.

శనివారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు సివిల్ సప్లై, రవాణా,విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులతో అడిగి తెలుసుకొని దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి హాస్టలు పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలన్నారు.అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు. ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు.జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్ల ను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు.

రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ,డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్,డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్,బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్,ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్,అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ,సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు.

జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలన్నారు.డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు

యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు.

అనంతరం సరూర్నగర్ లోని ఐశ్వర్య గ్యాస్ ఏజెన్సీ అదేవిదంగా వనస్థలిపురంలోని శ్రీనివాస్ గ్యాస్ ఏజెన్సీల గోదాములను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్యాస్ సరఫరా చేయాలని ఏజెన్సీ వారికి సూచించారు.

ఈ సమావేశంలో కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి,తహసీల్దార్ జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత,జిల్లా వైద్యాధికారి లలితా దేవి,సంక్షేమ శాఖ అధికారులు రామరావు, రామేశ్వరీ దేవి,ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 160 మంది లబ్ధిదారులకు రూ. 1.60 కోట్ల చెక్కులు అందజేత.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఐ

ఆడబిడ్డ పెళ్లి ఆ కుటుంబానికి భారం కాకూడదు.. కన్నవారి కళ్లల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్, చౌదరిగూడ, కొందుర్గు తదితర మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మొత్తం 160 మంది లబ్ధిదారులకు రూ. 1,60,18,560 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అందులో షాద్‌నగర్ మున్సిపాలిటీ లోని 20 మంది లబ్ధిదారులకు రూ. 20,22,320 విలువైన చెక్కులు, కొందుర్గ్, చౌదరిగూడెం, ఫరూఖ్ నగర్ మండలాలకు సంబందించిన 140 మంది లబ్ధిదారులకు భారీ ఎత్తున చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా, అర్హులైన ప్రతి పేదవాడికి అందాలన్నారు. “పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు సజావుగా సాగాలని ముఖ్యమంత్రి ఈ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు,ఆ కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఒక గొప్ప భరోసా అని పేర్కొన్నారు.అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్న వెంటనే త్వరితగతిన చెక్కులు అందేలా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, తహసిల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు కొప్పునూరి ప్రవీణ్, శ్రావణి,మురళీమోహన్, పెంటయ్య,బచ్చలి నరేష్,దిలీప్, నేతలు జయప్రకాష్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలోని జానమ్మ చెరువు అభివృద్ధి పనులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. అమృత్ స్కీమ్ లో భాగంగా 1 కోటి రూపాయలతో జానమ్మ చెరువు కట్ట మరమ్మత్తులు,వాకింగ్ ట్రాక్ తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,

పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు అవసరమైన నిధులను కేటాయించి ప్రజలకు మౌలిక వసతులు కల్పించి,అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తున్న హైడ్రా ఆగడాలను అసెంబ్లీలో నిలదీస్తాం

## : బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** రియల్ ఎస్టేట్ దందా కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ హైడ్రా చేస్తున్న ఆగడాలతో ఆందోళనకు గురవుతున్న బాచుపల్లి “ఏపీఆర్ ప్రణవ్ ఆంటీల్లా“ బాధితులను బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హెచ్ఎండిఏ ప్లాట్ల విక్రయాల కోసం రియల్ ఎస్టేట్ దండా చేసేందుకు గ్రీన్ జోన్ గా ఉన్న ప్రాంతంలో అక్రమంగా రోడ్డు వేస్తూ హైడ్రా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ప్రభుత్వమనేది ప్రజలకు అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి కానీ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ అనాలోచిత నిర్ణయాలను చేస్తూ హైడ్రా పేరుతో భయపెట్టడం సరికాదు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ హైడ్రా నిర్వహిస్తున్న ఆగడాలను అసెంబ్లీలో నిలదీస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఆర్ ప్రణవ్ ఆంటీల్లా సంక్షేమ సంఘం సభ్యులు రాజిరెడ్డి,నాగిరెడ్డి, సంతోష్,ఆనంద్, రమణ,పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, గాజుల సుజాత, రవి కిరణ్,జ్యోతి నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం



**ప్రజావినికిడి, (ముషిరాబాద్):**

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని హైదరాబాద్ హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఆదర్శ కిరణం సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో నిర్వహించిన బీసీ మహిళల సాధికారత సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పది అన్నారు. మహిలల విద్య కోసం కృషి చేసిన సావిత్రి బాయి పూలె,దుర్గా భాయ్ దేశ్ ముఖ్ వంటి వారిని, అన్యాయంపై పోరాడిన సమ్మ క్క సారలమ్మ, చాకలి ఐలమ్మలను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న అనేక సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆదర్శ కిరణం బడుగు బలహీన వర్గాల మాస పత్రిక అన్నారు.గత 34 సంవత్సరాలుగా వివాహ వేదిక ద్వారా వందలాది పెళ్లిళ్లు చేస్తూ,17 సంవత్సరాలుగా పత్రిక ద్వారా బీసీలను ఏకం చేస్తున్న బాలరాజు గౌడ్ కు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు ఉత్తమ ఆదర్శ దంపతులకు, పలువురు మహిళలకు అభినందన సత్కారం చేశారు. కార్యక్రమంలో హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్,నల్లకుంట కార్పొరేటర్ అమృత యాదవ్, సుప్రజ హాస్పిటల్ వింధ్య విజయ్ కుమార్, పల్లె లక్ష్మణ్ గౌడ్, చక్రవర్తిగౌడ్,బండి సాయన్న గౌడ్, గడ్డమీది అనురాధ గౌడ్,ముద్ద గోని రామ్మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాత రక్షణకు కఠిన చట్టం కావాలి ఢిల్లీలో పవన్ కుమార్ గుప్తా వినతి

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**



దేశవ్యాప్తంగా గోవధ నిషేధాన్ని కఠినంగా అమలు చేసే విధంగా ప్రత్యేక చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ నమో మిషన్ వందే గోమాతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పవరపు పవన్ కుమార్ గుప్త కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఈనెల 12వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో గోమాత సంరక్షణకు సంబంధించి పలు అంశాలను కేంద్ర మంత్రికి వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో గోమాతకు అత్యంత ప్రాధాన్యం ఉందని, గోవధను పూర్తిగా నిషేధించేలా కఠినమైన చట్టం తీసుకురావాలని పవన్ కుమార్ గుప్తా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నమో మిషన్ వందే గోమాతరం వ్యవస్థాపకుడు శ్రీ వీర మృద్విరాజ్ ఆచార్య పాల్గొని గోమాత పరిరక్షణ కోసం సంస్థ దేశవ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గోమాత సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సంస్థకు చెందిన ఇతర ముఖ్య నాయకులు కూడా పాల్గొని గోమాత రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.గోమాత పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా మరింత బలమైన చట్టం తీసుకురావాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రేమ పేరుతో ఎయిడ్స్ రోగి వికృతి చేష్టలు

## పెళ్లికి నిరాకరించిన యువతికి ఎయిడ్స్ ఇంజెక్షన్

## ఫిర్యాదుతో రంగంలోకి దిగి అరెస్ట్ చేసిన పోలీసులు

మేడ్చల్ **మార్చి 14 ప్రజావినికిడి ,**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం ప్రాంతంలో సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. తనను పెళ్లి చేసుకోవడం లేదనే కోపంతో ఓ యువకుడు, యువతికి ప్రాణాంతకమైన ఎయిడ్స్ సోకిన రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఎక్కించాడు. సినిమా తరహాలో జరిగిన ఈ పైశాచిక ఘటన ఇప్పుడు కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు మనోహర్, బాధితురాలిని కొంతకాలంగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నాడు. మనోహర్‌కు ఎయిడ్స్ పాజిటివ్ ఉందని తెలియడంతో ఆ యువతి అతడితో పెళ్లికి నిరాకరించింది. తన ప్రాణాలను పణంగాపెట్టి పెళ్లి చేసుకోలేనని స్పష్టం చేసింది. తన వ్యాధి గురించి తెలిసి పెళ్లికి నో చెప్పిందనే కోపంతో మనోహర్ ఉన్మాదిలా ప్రవర్తించాడు. ’నేను ఎలాగూ చనిపోతాను.. నువ్వు కూడా నాతోనే రావాలి’ అనే వికృత ఆలోచనతో, తన రక్తాన్ని లేదా ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఆ యువతి శరీరంలోకి ఎక్కించాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఘట్‌కేసర్ పోలీసులు వెంటనే స్పందించారు. మనోహర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ రక్తాన్ని అతను ఎక్కడి నుంచి సేకరించాడు? దీని వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. బాధితురాలిని వెంటనే ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రేమ పేరుతో ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు ప్రయోగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని స్థానికులు ఆకాంక్షించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## బీసీలు ఏకం కావాలి :రాగ్య అరుణ్ కుమార్




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో బీసీ జనసేన కార్యాలయాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, ఆర్.కృష్ణయ్య వారసుడు రాగ్య అరుణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత, మహిళలు మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. కళాశాలల్లో బీసీ విద్యార్థులకు తగిన సీట్లు కల్పించాలని కోరారు. యువత చిన్న వయసులోనే మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. బీసీలు అన్ని రంగాల్లో, ముఖ్యంగా ఉద్యోగాలు మరియు రాజకీయాల్లో ఎదగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప,జిల్లా అధికార ప్రతినిధి స్రవంతి రాజ్, జిల్లా అధ్యక్షులు కాటన్ భాగ్యలక్ష్మి గౌడ్, జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్, షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీద రమేష్, బీసీ జాతీయ జనసేన మహిళా సీనియర్ నాయకురాలు బాస వరలక్ష్మి, నియోజకవర్గ సీనియర్ నాయకురాలు సౌజన్య, టౌన్ సీనియర్ నాయకురాలు మమత, నియోజకవర్గ సీనియర్ నాయకురాలు ఏలూరి వసంత, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలేటి నరసింహులు, జిల్లా యువజన అధ్యక్షులు శివ ముదిరాజ్,రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటయ్య,సాయిలు,ఆగనూరు బసవప్ప, బైరమణి శంకరయ్య, బుజ్జమ్మ (ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షురాలు),సింధూర (టౌన్ అధ్యక్షురాలు),అరుణ్ సాయి, శ్రావణ్, ఈశ్వరయ్య,చెట్ల బాలరాజు,రాములు,కిషన్,శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంది వెంకట్ రాంరెడ్డి**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలుకు తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంది వెంకట్ రాంరెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఈ అసెంబ్లీ సమావేశాల్లో కార్యాచరణ రూపొందించాలని,నిజమైన ఉద్యమ కారులతో కమిటీ వేసి ఉద్యమ కారులను గుర్తించాలన్నారు.ఉద్యమ కారుల సంక్షేమం కోసం,ఐక్యత కోసం హామీల అమలుకు కృషి చేస్తున్న తెలంగాణ సమాఖ్య కన్వీనర్ కరుణాకర్ దేశాయ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి పదవ బ్రహ్మోత్సవాల వేడుకలు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయశ్రీ కాలనీ నందు శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పదవ బ్రహ్మోత్సవాల వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు చైర్మన్ నర్సిరెడ్డి,రమణారెడ్డి,కిరణ్ కుమార్,శ్యామ్ సుందర్ రెడ్డి,బాలరాజు,నల్లారెడ్డి,లోకేష్ గౌడ్,సత్యనారాయణ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి,అధ్యక్షులు రాజేశ్,రామచంద్ర,జంగయ్య,శ్రీనివాస్ రెడ్డి,నర్సింహచారి,మహేందర్ రెడ్డి,భారస నాయకులు జగదీష్ యాదవ్,విజయ్ భాస్కర్ రెడ్డి దేవాలయం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** చంపాపేట డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం దగ్గర ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువజన అధ్యక్షులు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతాలకు అతీతంగా పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు భారస నాయకులు,ముస్లిం బస్తి మసీదు కమిటీ పెద్దలు రిజ్వాన్ భాయ్,సలీంభాయ్ పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలకు కరెంటు ఇబ్బందులు కల్పించొద్దు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**

**విద్యుత్ డిఈ శ్యాంసుందర్ రెడ్డి కార్యాలయంలో సమీక్ష సమావేశం**

**వేసవిలో తాగు,సాగునీటి సరఫరాకు విద్యుత్ ఆటంకం ఉండొద్దు**

**నూతన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్లను సన్మానించిన విద్యుత్ అధికారులు.**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలో వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని
షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోనీ విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో నియోజకవర్గ విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సమీక్షకు హాజరైన పట్టణ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందె మోహన్ తదితరులను విద్యుత్ శాఖ అధికారులు మర్యాద పూర్వకంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యుత్ శాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ..

**వేసవిలో ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయండి**

ప్రజలకు వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆయన కోరారు. విద్యుత్ సరఫరా పైననే మొత్తం ఆధారపడి ఉంటుందని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని దీనికి సంబంధించిన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.వేసవిలో విద్యుత్ కొరత లేకుండా చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా కరెంటు కొరతల వల్ల పంటలు ఎక్కడ ఎండిపోకూడదని తాగునీరు సాగునీటికి ఇబ్బంది రాకుండా యుద్ధ ప్రాతిపదికన అన్ని చర్యలు తీసుకోవాలని డిఈ శ్యాంసుందర్ రెడ్డి ద్వారా సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందె మోహన్. ముదిరాజ్, అన్ని మండల పార్టీ అధ్యక్షుడులు శ్రీకాంత్ రెడ్డి,గూడ వీరశం, హరినాథ్ రెడ్డి,కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్



గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,నేతలు రఘు నాయక్,జ్యమద్ ఖాన్ నర్సింహులు,ఆంజనేయులు, విద్యుత్ శాఖ డిఈ శ్యామ్ సుందర్ రెడ్డి విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఠాకూర్ అశ్విన్ సింగ్ జన్మదిన వేడుకలు





**కొత్తపేట; ప్రతినిధి, మార్చి,14 (ప్రజా వినికిడి)**

కొత్తపేట్ డివిజన్ పరిధి మోహన్ నగర్ ప్రజయ్ నివాస్ లో ఠాకూర్ అశ్విన్ సింగ్ జన్మదిన వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా తాజా మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్, శ్రీనివాస్ చౌదరి పాల్గొని అశ్విన్ సింగ్ ను శాలువలతో గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించారు. అశ్విన్ సింగ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అశ్విన్ సింగ్ ను శాలువలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం ఠాకూర్ అశ్విన్ సింగ్ ఇక్కడికి విచ్చేసి నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.


## ఐపీఎల్ టికెట్లపై వివాదం- హెచ్‌సీఏ పై టీసీఏ ఆరోపణలు




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం (ఉప్పల్)లో జరిగే ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్ల పంపిణీపై వివాదం చెలరేగిందని, ప్రతి మ్యాచ్‌కు వేల సంఖ్యలో ఉచిత పాస్‌లు వస్తున్నప్పటికీ అవి యువ క్రికెటర్లకు అందడం లేదని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి ఆరోపించారు. శనివారం దిల్సుక్ నగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గురువారెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఐపీఎల్ మ్యాచ్‌కు సుమారు 4,000 ఉచిత పాస్‌లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు అందుతున్నాయ ని తెలిపారు. అయితే ఆ పాస్‌లను అసోసియేషన్ అధికారులు తమ వద్దే ఉంచుకుంటున్నారని,నిజంగా క్రికెట్ ఆడుతున్న యువ ఆటగాళ్లకు ఇవ్వడం లేదని ఆరోపించారు.ఈ పాస్‌లను ముందుగా హెచ్‌సీఏ, టీసీఏలో నమోదు చేసుకున్న యువ క్రికెటర్లకు ఇవ్వాలని టీసీఏ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చెందాలంటే నిజమైన ఆటగాళ్లను ప్రోత్సహించాల్సిందేనని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఉప్పల్ స్టేడియంలో భద్రతా అంశాలపైనా టీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తుందన్నారు. అగ్నిమాపక భద్రతా అనుమతులు లేకుండానే మ్యాచ్‌లు నిర్వహిస్తే ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించకపోతే ఐపీఎల్ మ్యాచ్‌లను ఇతర రాష్ట్రాలకు తరలించే పరిస్థితి రావచ్చని కూడా పేర్కొన్నారు. అదే విధంగా హెచ్‌సీఏలో పరిపాలనను శుభ్రం చేయడానికి బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ప్రత్యేక పర్యవేక్షణ కమిటీని నియమించాలని టీసీఏ కేంద్రాన్ని కోరారు. మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడు మహమ్మద్ అజారుద్దీన్ కూడా కోర్టు ఆదేశాలను పట్టించుకోలేదని ఆరోపించారు. హెచ్‌సీఏలో మొత్తం ఆర్థిక అవకతవకలు రూ.300 కోట్లకు పైగా ఉండవచ్చని టీసీఏ అంచనా వేసింది. రాజకీయ నాయకులు, పవర్ బ్రోకర్లు, ప్రైవేట్ అకాడమీలు కలిసి తెలంగాణ క్రికెట్‌ను దెబ్బతీస్తున్నారని పేర్కొంది. నిజాలు బయటపడే వరకు చట్టపరమైన పోరాటం కొనసాగిస్తామని గురువారెడ్డి స్పష్టం చేశారు.

## ఎల్‌బీ నగర్ -హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్

**కేంద్రం అనుమతి రాగానే శంకుస్థాపన మంత్రి కోమటిరెడ్డి**



**హయత్ నగర్, మార్చి 14 ప్రజావినికిడి,**

నాగ్‌పూర్ (మహారాష్ట్ర) తరహాలో హైదరాబాద్‌లో ఎల్‌బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు రూ.950 కోట్లతో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించగానే ముఖ్యమంత్రితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. శనివారం హయత్ నగర్‌లోని ఓల్డ్ నేషనల్ హైవే సాయిబాబా దేవాలయం నుంచి జీ స్కూల్ వరకు రూ.10 కోట్లతో చేపడుతున్న నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ కోసం రాష్ట్ర వాటాగా రూ.200 కోట్లు చెల్లిస్తామని చెప్పారు. దాని నిర్మాణంతో హైదరాబాద్ ఈస్ట్ రూపురేఖలు మారిపోతాయన్నారు. హయత్‌నగర్, తారామతిపేట్, అబ్దుల్లాపూర్‌మెట్, ఇంజాపూర్, కొహెడ పండ్ల మార్కెట్ ప్రాంతాల్లో అన్ని రోడ్లను నాలుగు లేన్లుగా మారుస్తామని తెలిపారు. రూ.10 వేల కోట్లతో హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మూసీ నది సుందరీకరణను చేపట్టి తీరుతామన్నారు. ఈ ప్రాజెక్టులో ఇళు కోల్పోయేవారికి పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో బస్సు చార్జీలకు డబ్బులు లేని వ్యక్తులు అవినీతికి పాల్పడి వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ నిధులన్నీ ఆంధ్రాకు తరలించి వారి పట్టణాలను అభివృద్ధి చేసుకున్నారన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి పట్టువదలకుండా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ సాధించారన్నారు. రోడ్ల విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న బాధితులకు టీడీఆర్ ఇప్పించాలని మంత్రిని కోరారు.

# అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !

**మార్చి 14 ప్రజావినికిడి ,**
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పులను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉయిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై



పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మోహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది.
మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

## మొజ్తబా ఆచూకీ చెబితే.. .10మిలియన్ డాలర్లు

### రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

**వాషింగ్టన్‌మార్చి 14 ప్రజావినికిడి ,**



ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే 'రివార్డ్ ఫర్ జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్‌ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

-------------------

## ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం

### షాపింగ్ మాల్స్ మూతతో పర్యాటకం బంద్

దుబయ్,**మార్చి 14 ప్రజావినికిడి ,):** :దుబాయ్.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల కలల నగరం. పెట్టుబడులకు, రక్షణకు, స్వేచ్ఛా జీవితానికి దుబాయ్ ప్రతీక. విమానయాన రంగానికి కీలక స్థానం. ఎప్పుడూ విదేశీ పర్యాటకులు, పెట్టుబడిదారులతో కళకళలాడే నగరం. అలాంటి మహా నగరాన్ని ఇరాన్ యుద్ధం కళా విహీనంగా మార్చింది. పశ్చిమాసియాలో యుద్ధం దుబాయ్ నగరంపై తీవ్ర ప్రభావం చూపించింది .యుద్ధం నేపథ్యంలో దుబాయ్ నగరం బోసిపోయింది. చాలా ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, వాణిజ్య సంస్థలను మూసేశారు. రోడ్లపై జనసంచారం లేదు. నిత్యం పర్యాటకులతో కళకళలాడే బీచ్‌లు ఖాళీగా కనిపిస్తున్నాయి. బుర్జ్ అల్ అరబ్ సహా పలు ప్రముఖ హోటళ్లు క్షిపణి దాడులకు గురి కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. చాలా మంది దేశం విడిచి వెళ్లిపోయారు.విమాన సర్వీసులు భారీగా రద్దవ్వడంతో పర్యాటక రంగమూ కుదేలైంది. డిమాండ్ పెంచడానికి హోటళ్లు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నా స్పందన లేదు. సిటీ, స్టాండర్డ్ చార్టెర్డ్ తదితర అంతర్జాతీయ బ్యాంకులు తమ కార్యాలయాలను ఖాళీ చేశాయి. వీధుల్లో జనసంచారం కనిపించడం లేదు.

## మరింత దిగజారిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ,మార్చి 14 ప్రజావినికిడి ,:**



అంతర్జాతీయంగా అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు, రూపాయి విలువతో పాటు బంగారం, వెండి ధరలు కూడా మరింత కిందకు దిగివస్తున్నాయి. శనివారం కూడా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడమే బంగారం, వెండి తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. శనివారం ఉదయం 10:10 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,59,660కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.1030 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,350 దగ్గర ఉంది . నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.950 మేర తగ్గింది. రోవైపు వెండి ధరలు కూడా శనివారం తగ్గుదల నమోదు చేశాయి. వెండి కిలోకు రూ.4,900 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.75 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.8 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

--------------

# అమెరికాలో వీసా మోసాలు

### 11మంది భారతీయుల అరెస్ట్

### నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు




**వాషింగ్టన్,మార్చి 14 ప్రజావినికిడి ,** :అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టయిన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు. వీరిని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలుస్తోంది. వీసా మోసానికి పాల్పడినట్టుగా నేరం రుజువైతే.. మూడేళ్ల జైలు శిక్ష, 2.50 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు రూ.2.10 కోట్లు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.

## రాజధానిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు

### అమరావతి గ్రామాల్లో పర్యటించిన మంత్రి నారాయణ



**అమరావతి,మార్చి 14 ప్రజావినికిడి ,** :అమరావతిలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఈ పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో అండర్ గ్రౌండ్ వాటర్, స్టామ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తామని తెలిపారు. శనివారం అమరావతిలోని అనంతవరం, నెక్కలు గ్రామసభల్లో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రసంగించారు. మౌలిక సదుపాయాల కల్పనపై, గ్రామసభల నిర్వహణపై దృష్టిపెట్టామని చెప్పుకొచ్చారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలోని పనుల్లో ప్రస్తుతం 30 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాలు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. 2027 జూన్ నాటికి రాజధానిలో 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్డు,1500 కిలోమీటర్ల లేట్ అవుట్ రోడ్లు పూర్తి అవుతాయని వెల్లడించారు. అమరావతిలో శరవేగంగా ఐకానిక్ భవనాల పనులు జరుగుతున్నాయని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

---------------

## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

### అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి



**హైదరాబాద్,మార్చి 14 ప్రజావినికిడి ,**
తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 2676 కేంద్రాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తామని అధికారులు చెప్పారు. పలు కేంద్రాల్లో విద్యార్థులకు ఆల్‌ది బెస్టు చెబుతూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలున్నాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# శుభ్‌మన్ గిల్‌కు అత్యున్నత పురస్కారం

భారత క్రికెట్ నియంత్రణ మండలి శుభ్‌మన్ గిల్‌ను 'మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుతో సత్కరించనుంది. శనివారం 'నమన్ అవార్డ్స్ 2026' జాబితాను విడుదల చేసింది. ఇందులో శుభ్‌మన్ గిల్‌కు మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్, స్టార్ ఉమెన్ బ్యాటర్ స్మృతి మంధానకు బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం, మార్చి 15న జరగనుంది. నమన్ అవార్డులు 2006-07లో ప్రారంభించారు. గత ఏడాది కాలంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రికెటర్లను ఈ అవార్డులతో గౌరవిస్తారు. మెన్స్ కేటగిరీలో ఇచ్చే బెస్ట్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును 'పాలీ ఉమ్రిగర్ అవార్డు' అని పిలుస్తారు. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం భారత టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్‌గా ఉన్నాడు. గిల్ పాలీ ఉమ్రిగర్ అవార్డును అందుకోవడం ఇది రెండోసారి. 2025 సంవత్సరంలో 9 టెస్టు మ్యాచ్‌ల్లో 983 పరుగులు చేశాడు. గత ఏడాది టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 754 పరుగులతో రాణించాడు.

ఇవి కాకుండా 11 వన్డేల్లో 490 పరుగులు చేశాడు. మరోవైపు, స్మృతి మంధాన వరుసగా రెండో ఏడాది బెస్ట్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ అవార్డును అందుకోబోతోంది. మంధాన ఈ గౌరవాన్ని అందుకోవడం ఇది ఐదోసారి కావడం విశేషం. టీ20 వరల్డ్ కప్ 2026కి ముందు వైస్ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్‌ను టీ20 జట్టు నుండి తప్పించారు.

పేలవమైన ఫామ్ కారణంగా అతడిపై వేటు పడింది. 2025 ప్రారంభం నుండి టీ20ల్లో వరుసగా భారీ ఇన్నింగ్స్‌లు ఆడటంలో గిల్ విఫలమయ్యాడు. దీని ఫలితంగా టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. స్టార్ బ్యాటర్ అయినప్పటికీ, జట్టు ప్రయోజనాలే ముఖ్యం కావడంతో బీసీసీఐ సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గిల్‌కు అవకాశం ఇవ్వలేదు. కాగా, టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్‌లో భారత్ 96 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టును ఓడించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడం తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ వరుసగా రెండోసారి అందుకున్న జట్టుగా టీమిండియా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్‌ను రికార్డు స్థాయిలో మూడోసారి అందుకున్న ఏకైక జట్టుగా భారత్ చరిత్ర లిఖించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ మొదట్లో తడబడిన చివరికి ఆశించిన స్థాయిలో రాణించి టీ20 వరల్డ్ కప్‌ను నిలుపుకుంది. స్వదేశంలో టీ20 వరల్డ్ కప్ నెగ్గిన జట్టుగా భారత జట్టు నిలిచింది.

# గంభీర్ మాస్టర్ ప్లాన్ వర్కవుట్ అవుతుందా?

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రస్తుతం స్వర్ణయుగాన్ని ఆస్వాదిస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టీ20 వరల్డ్ కప్ 2026 వంటి రెండు భారీ ఐసీసీ టైటిళ్లను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అతి తక్కువ కాలంలోనే రెండు ఐసీసీ ట్రోఫీలు సాధించిన తొలి భారతీయ కోచ్‌గా గంభీర్ రికార్డు పుటల్లోకి ఎక్కారు. అయితే, టీమిండియా మాజీ సారథి సౌరవ్ గంగూలీ మాత్రం గంభీర్ అసలు సిసలు పరీక్ష ఇంకా ముందుందని అభిప్రాయపడ్డారు. సౌరవ్ గంగూలీ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వైట్ బాల్ క్రికెట్‌లో గంభీర్ వ్యూహాలకు 2027 వన్డే ప్రపంచకప్ అతి పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. ఈ టోర్నీ సౌతాఫ్రికా వేదికగా జరగనుండటమే దీనికి ప్రధాన కారణం. అక్కడి పిచ్‌లు, వాతావరణ పరిస్థితులు ఉపఖండపు జట్లకు అంత తేలికగా లొంగవు. పేస్, బౌన్స్‌కు అనుకూలించే ఆ పిచ్‌లపై టీమిండియాను ప్రపంచ విజేతగా నిలపడమే గంభీర్ నాయకత్వానికి అసలైన గీటురాయి అని గంగూలీ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జట్టు ఉన్న ఫామ్‌ను చూస్తుంటే గంభీర్ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనందరికీ గుర్తున్నట్లుగా.. 2023 వన్డే ప్రపంచకప్‌లో భారత్ వరుస విజయాలతో ఫైనల్ చేరినా, దురదృష్టవశాత్తూ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. ఆ గాయం అభిమానుల గుండెల్లో ఇంకా పచ్చిగానే ఉంది. ఆ లోటును 2027లో భర్తీ చేయాలని భారత్ పట్టుదలతో ఉంది. అంతేకాకుండా, 2027 ప్రపంచకప్ భారత దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు చివరి మెగా టోర్నీ అయ్యే అవకాశం ఉంది. ఈ దిగ్గజాలకు ఘనమైన వీడ్కోలు పలకాలంటే ట్రోఫీ గెలవడం గంభీర్‌పై ఉన్న అదనపు ఒత్తిడి అని గంగూలీ విశ్లేషించారు. కేవలం వైట్ బాల్ క్రికెట్ మాత్రమే కాకుండా, టెస్ట్ క్రికెట్‌లోనూ గంభీర్ తన ముద్ర వేయాలని గంగూలీ సూచించారు. ముఖ్యంగా పిచ్‌ల గురించి ఎక్కువగా ఆలోచించకుండా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆడేలా జట్టును సిద్ధం చేయాలని కోరారు. పిచ్ స్వభావాన్ని మెదడులో నుంచి తీసేసి, సహజసిద్ధమైన ఆట తీరుపై దృష్టి పెడితే టెస్టుల్లోనూ భారత్ అగ్రస్థానంలో ఉంటుందని సూచించారు. గంభీర్ ఒక అద్భుతమైన కోచ్ అని, ఆయనకు తగినంత సమయం ఇస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారని గంగూలీ పూర్తి మద్దతు ప్రకటించారు.



# ఢిల్లీ జట్టును వీడిన కెవిన్ పీటర్సన్

ఐపీఎల్ 2026 సందడి మొదలవ్వకముందే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు గట్టి షాక్ తగిలింది. టోర్నీ ప్రారంభానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండగా, ఆ జట్టు మెంటార్‌గా ఉన్న ఇంగ్లాండ్ మాజీ దిగ్గజ బ్యాటర్ కెవిన్ పీటర్సన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ సీజన్‌లో తాను ఢిల్లీ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ వేదికగా ఎదిగి, గతంలో ఢిల్లీ జట్టుకే ప్రాతినిధ్యం వహించిన పీటర్సన్, జట్టును వీడటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. పీటర్సన్ తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఆయన హిందీలో పోస్ట్ చేయడం విశేషం. మెంటార్ బాధ్యతలకు కేటాయించాల్సిన సమయం ప్రస్తుతం తన వద్ద లేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఐపీఎల్ ప్రేమికులకు ఆయన ఒక తీపి కబురు కూడా చెప్పారు. మెంటార్‌గా జట్టు పక్కన ఉండకపోయినా, కామెంట్రీ బాక్స్‌లో కూర్చుని తన గొంతుతో అభిమానులను అలరిస్తానని పీటర్సన్



హామీ ఇచ్చారు. "ఈ సీజన్‌లో నేను ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా ఉండలేను. ఈ పనికి కావాల్సిన సమయాన్ని నేను కేటాయించలేకపోతున్నాను. ఆటగాళ్లందరికీ ఆల్ ది బెస్ట్. అయితే మిమ్మల్ని కామెంట్రీ బాక్స్‌లో కలుస్తాను. ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యుత్తమ లీగ్. మిమ్మల్ని త్వరలోనే చూడాలని ఉంది" అంటూ పీటర్సన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. గత సీజన్‌లో పీటర్సన్ మెంటార్‌గా ఉన్నప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన పర్వాలేదనిపించింది. సీజన్ ప్రారంభంలో అదరగొట్టినా, చివర్లో తడబడటంతో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయి ఐదో స్థానంలో నిలిచింది. ఐపీఎల్ ప్రారంభానికి కేవలం 14 రోజుల ముందు ఇలాంటి కీలక వ్యక్తి దూరం కావడం ఢిల్లీ క్యాపిటల్స్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రిషబ్ పంత్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు ఈసారి ఎలాగైనా కప్పు కొట్టాలని పట్టుదలతో ఉంది. ఇప్పుడు పీటర్సన్ స్థానంలో కొత్త మెంటార్‌ను తీసుకుంటారా లేక ఉన్న కోచింగ్ స్టాఫ్‌తోనే ముందుకు వెళ్తారా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా పీటర్సన్ మెరుపు విశ్లేషణలు కామెంట్రీ బాక్స్ నుంచే వినాల్సి రావడం ఢిల్లీ అభిమానులకు కాస్త నిరాశ కలిగించే విషయమే.

# సల్మాన్ అఘాపై ఐసీసీ చర్యలు



పాకిస్థాన్ వైస్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘాపై ఐసీసీ చర్యలు తీసుకుంది. బంగ్లాదేశ్‌తో శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సల్మాన్ అఘా రనౌట్ అయిన తీరుపై తీవ్ర దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని కొందరంటే.. మరికొందరు కాదని వాదిస్తున్నారు. నాన్‌స్ట్రైకర్‌లో ఉన్న సల్మాన్ అఘా.. బ్యాటర్ ఆడిన బంతి తన బ్యాట్‌కు తగలడంతో బౌలర్‌కు అందించే ప్రయత్నం చేశాడు. కానీ బౌలర్ బంగ్లాదేశ్ కెప్టెన్ అయిన మెహ్‌దీ హసన్ మిరాజ్ బంతిని వికెట్లకు కొట్టి రనౌట్ చేశాడు. దాంతో తీవ్ర అసహనానికి గురైన సల్మాన్ అఘా.. మైదానం వీడుతూ తన గ్లోవ్స్, బ్యాట్‌ను నేలకు కొట్టాడు. ఈ చర్యను తప్పుబట్టిన ఐసీసీ.. మ్యాచ్ రిఫరీ నీయముర్ రషీద్ ఫిర్యాదుతో సల్మాన్ అఘా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు తేల్చి ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. 'క్రికెట్ వస్తువలను అగౌరవపరిచినట్లు అఘాపై ఫిర్యాదు అందింది. మైదానంలోనే అతను హెల్మెట్, గ్లోవ్స్, బ్యాట్‌ను విసిరేసినట్లు తేలింది. గతంలో అతని నుంచి ఇలాంటి ప్రవర్తన చూడలేదు. కానీ తాజాగా అతను ప్రవర్తించిన తీరుపై చర్యలు తీసుకుంటున్నాం. అతని ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను జత చేశం. బంగ్లాదేశ్ ఆటగాడు లిటన్ దాస్‌తో వాగ్వాదంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అది కేవలం అపార్థంగా పరిగణించాం. మేం చట్ట ప్రకారమే నడుచుకున్నాం. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ తీర్పు ఇచ్చాం.'అని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. 24 నెలల వ్యవధిలో 4 డీమెరిట్ పాయింట్స్ వస్తే ఒక టెస్ట్ లేదా రెండు టీ20లు/ వన్డేలు ఆడకుండా నిషేధం విధిస్తారు.తన రనౌట్ నిబంధనల ప్రకారం సరైనదే అయినా.. క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని సల్మాన్ అలీ అఘా అభిప్రాయపడ్డాడు. తానైతే క్రీడాస్ఫూర్తికే ప్రాధాన్యత ఇచ్చేవాడినని, పాకిస్థాన్ ఎప్పుడూ ఇలా చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోమని స్పష్టం చేశాడు. బంతి తన ప్యాడ్‌తో పాటు బ్యాట్‌కు తగలడంతోనే బౌలర్‌కు అందించాలనుకున్నాని, తనకు పరుగు తీసే ఉద్దేశం కూడా లేదని సల్మాన్ అఘా పేర్కొన్నాడు. మరోవైపు మెహ్‌దీ హసన్ మిరాజ్ తన చర్యను సమర్థించుకున్నాడు. ఆ సమయంలో తాను బంతిని మాత్రమే చూశానని తెలిపాడు. ఒకవేళ ఆ బంతిని తాను వదిలేసి ఉంటే సల్మాన్ అఘా కచ్చితంగా పరుగు కోసం వెళ్లేవాడని పేర్కొన్నాడు. ఆ సమయంలో తన ఆలోచన ఇలానే ఉందన్నాడు.

# ఐపీఎల్ షెడ్యూల్‌లో కీలక మార్పు..!



బౌండరీలమోత... సిక్సర్ల వర్షం కురిపించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ షెడ్యూలు విడుదలైంది. డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ తో ప్రారంభ మ్యాచ్ ఆడబోతోంది. నాలుగు రాష్ట్రాలైన పశ్చిమ బంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాంతో పాటు పుదుచ్చేరి వంటి కేంద్ర పాలిత ప్రాంతంలో ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వేదికల మార్పు చేర్పులతో పూర్తిస్థాయి విడుదల ఖరారు చేయలేకపోయారు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ప్రాథమికంగా తొలిజాబితాను విడుదల చేసింది. పది వేదికలపై 20 మ్యాచ్ లతో ఆడే విధంగా షెడ్యూలు ఖరారైంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ ఆరంభానికి సమయం ఆసన్నమైంది. దీజజ× ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇండియా ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తోంది. ఐపీఎల్ మెయిన్ స్పాన్సర్ గా టాటా సంస్థ వ్యవహరిస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28వ తేదీన ఆరంభం కాబోతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మార్చి 28 నుంచి ఏప్రిల్ 12 తేదీ మధ్య పది వేదికలపై 20 మ్యాచులతో తొలి జాబితాను ఖరారు చేశారు. బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ ఛండీఘర్, లక్నో, కోల్ కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, హైదరాబాద్ వేదికలలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. యధావిధిగా వీకెండ్ రోజుల్లో డబల్ హెడ్డర్ మ్యాచులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ముప్పై నిమిషాలకు తొలిమ్యాచ్, రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు మరో మ్యాచ్ నిర్వహిస్తారు. ఐపీఎల్ 19వ సీజన్ ఆరంభ మ్యాచ్ బెంగళూరు చిన్నస్వామిస్టే డియం వేదికగా మార్చి 28వ తేదీన శనివారం సాయంత్రం డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు... సన్ రైజర్స్ హైదరాబాద్ తో తలపడబోతోంది. ఐపీఎల్ షెడ్యూల్ ఖరారుతో మ్యాచ్ నిర్వహణ ఏర్పాట్ల పనులు చేపట్టారు. ఐపీఎల్ 2026 సీజన్ రెండో మ్యాచ్ మార్చి 29వ తేదీన ఆదివారం రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు ముంబైలో జరుగుతుంది. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ మూడో మ్యాచ్ మార్చి 30వ తేదిన సోమవారం గౌహతిలో జరుగుతుంది. బర్సపర క్రికెట్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పోటీపడుతాయి.ఐపీఎల్ 2026 సీజన్ నాలుగో మ్యాచ్ మార్చి 31వతేదీన మంగళవారం న్యూ ఛండీఘర్ లో జరుగుతుంది. ముల్లన్ పూర్ మహారాజ యాదవింద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతాయి. ఐపీఎల్ 2026 సీజన్ ఐదో మ్యాచ్ ఏప్రిల్ ఒకటో తేదీన బుధవారం లక్నోలో జరుగుతుంది. భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి ఏక్నా క్రికెట్ స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు ఆడుతాయి.



# ఆర్‌సీబీ కోసం స్వీడెన్ కంపెనీ భారీ ఆఫర్!

ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును కొనుగోలు చేసేందుకు స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గ్రూప్ తీవ్రంగా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఆర్‌సీబీని కొనుగోలు చేసేందుకు రూ.18,520 కోట్లు చెల్లించేందుకు కూడా ఈ సంస్థ సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆర్‌సీబీ ఫ్రాంచైజీ కొనుగోలుకు సంబంధించి బిడ్ల దాఖలుకు చివరి తేదీ మార్చి 16. ప్రస్తుతం ఆర్‌సీబీ ఫ్రాంచైజీకి.. యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ మాతృ సంస్థ అయిన డయాజియో యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ యజమానిగా ఉంది. నవంబర్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తన వాటాను అమ్మకానికి పెట్టిన సంగతి తెలిసిందే. తమ ప్రధాన వ్యాపారంలో పెట్టుబడులు పెంచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ విక్రయంలో పురుషుల ఐపీఎల్ జట్టుతో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ జట్లు రెండూ ఉన్నాయి. అప్పటి నుంచి దాదాపు తొమ్మిది నుంచి పంది మంది బిడ్డర్లను షార్ట్ లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఆర్‌సీబీ ఫ్రాంచైజీని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్న వారిలో సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈఓ అదార్ పూనావాలా, మణిపాల్ గ్రూప్ ఛైర్మన్ రంజన్ పాయ్, ఈక్వాటీ, లాన్సర్ క్యాపిటల్ సంస్థల వారు ఉన్నారు. మార్చి 31 నాటికి అమ్మకపు ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. దీంతో ఫ్రాంచైజీ క్రికెట్‌లో అత్యంత విలువైన ఆస్తుల్లో ఒకటిగా ఆర్‌సీబీ నిలవనుంది. 2008లో ఐపీఎల్ ఆరంభ సమయంలో యూబీ గ్రూప్ అధినేత విజయ్ మాల్యా బెంగళూరు ఫ్రాంచైజీని దక్కించుకున్నారు.

# 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు



పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు

## పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్న ప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.




# నిర్మాతగా నేను పూర్తిగా నష్టపోయా : విజయ్ సేతుపతి

సాధారణంగా సినీ పరిశ్రమలో తమ వైఫల్యాలను దాచుకోవాలని చూసే వారు ఎక్కువగా ఉంటారు. కానీ తమిళ నటుడు విజయ్ సేతుపతి మాత్రం తాను నిర్మాతగా మారి తీసిన సినిమాలన్నీ నష్టాలనే మిగిల్చాయని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. కేవలం లాభాల కోసం కాకుండా, వైవిధ్యమైన కథల మీద ఉన్న మక్కువతోనే తాను సినిమాలు తీశానని ఆయన స్పష్టం చేశారు. నిర్మాతగా విజయ్ సేతుపతి తన ప్రయాణాన్ని 'సంగుతేవన్' అనే చిత్రంతో ప్రారంభించగా, అది మధ్యలోనే ఆగిపోవడంతో సుమారు రూ. 1.75 కోట్ల నష్టం వాటిల్లింది. ఆ తర్వాత ఆయన తన సొంత బ్యానర్‌పై నిర్మించిన ఆరెంజ్ మిఠాయి, మేర్కు తోడర్చి మలై, జుంగా, లాభమ్ వంటి చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, ఆర్థికంగా మాత్రం ఆయనకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. అయినప్పటికీ, మనసుకు నచ్చిన కథలను వెండితెరకు పరిచయం చేశానన్న తృప్తి తనకు ఉందని, ఆ సినిమాల విషయంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన చెప్పుకొచ్చారు.

నిర్మాతగా ఎదురైన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే, ప్రస్తుతం ఆయన డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టారు. విజయ్ సేతుపతి నిర్మాణంలో రూపుదిద్దుకున్న 'కాట్టాన్' అనే వెబ్ సిరీస్ త్వరలో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.



# 'రాకాసా' నుంచి 'పదే పదే' మెలోడీ..



**టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ సంగీత్ శోభన్, నయన్ సారిక లీడ్ రోల్స్ లో నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీ రాకాసా మూవీ రిలీజ్ కు సిద్ధమవుతోంది. మానసా శర్మ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను మెగా డాటర్ నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఆ సినిమాను సమర్పిస్తుండడం విశేషం. మరికొద్ది రోజుల్లో మూవీ రిలీజ్ కానుండగా.. మేకర్స్ ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు సూపర్ రెస్పాన్స్ రాగా.. సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయని చెప్పాలి. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ లో భాగంగా ఫస్ట్ సింగిల్ ను విడుదల చేసిన మేకర్స్.. తాజాగా రెండో సింగిల్ పదే పదే అనే మెలోడీ పాటను తీసుకొచ్చారు. పదే పదే ప్రాణం నిన్నే కోరగా.. అంటూ సాగుతున్న ఆ పాటలో ప్రేమలో ఉండే స్వీట్ ఫీలింగ్స్ ను క్లియర్ గా చూపించారని చెప్పాలి. ప్రేమ మొదలయ్యే సమయంలో మనసులో కలిగే భావాలను పాటలో అందంగా ఆవిష్కరించారు. సాంగ్ కు కిట్టూ విస్సాప్రగడ సాహిత్యం అందించగా.. ఆయన ప్రేమలోని చిన్న చిన్న ఎమోషన్స్ ఈజీగా వ్యక్తం చేసేలా పదాలు రాశారు. సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ సాంగ్ కు సాఫ్ట్ మెలోడీ ట్యూన్ అందించారు. ముఖ్యంగా వీణ స్వరాలు ఆధారంగా తీసుకుని కంపోజ్ చేయగా.. అది పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోడ్రన్ మ్యూజిక్ కు సంప్రదాయ వాద్యాన్ని యాడ్ చేసి కంపోజ్ చేయడం వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా మారింది. సాంగ్ ను సింగర్ సింధుజా శ్రీనివాసన్ ఆలపించగా.. ఆమె వాయిస్ పాటలోని ఎమోషన్స్ ను అందంగా వ్యక్తం చేస్తూ ఆకట్టుకుంటోంది.**





# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ

## ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్

బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనూరాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్

## అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ

## రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613